లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

జన్నారం,జూన్ 30(వుదయం విలేకరి) జన్నారం లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం రోజున సాయంత్రం స్థానిక ఆర్ ఆర్ ఎస్ గార్డెన్స్ లో ఎన్నుకున్నారు.ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ లయన్ మోర బద్రిశం ఆధ్వర్యంలో నూతన కమిటీ క్లబ్ అధ్యక్షులుగా తోట లచ్చన్న,ప్రధాన కార్యదర్శిగా ఎర్ర ప్రవీణ్, కోశాధికారి గా కామెరా ప్రేమ్ సాగర్, ఉపాధ్యక్షులుగా రామడుగుల రమేష్ రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు తోట లచ్చన్న మాట్లాడుతూ క్లబ్ అభివృద్ధి కోసం సాయ శక్తుల శక్తి వంచన లేకుండా పనిచేస్తానని,సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జోన్ చైర్ పర్సన్ కస్తూరి సతీష్ కుమార్, క్యాబినెట్ మెంబర్స్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి ,జక్కు భూమేష్ అంజితరావు,లేడి లయన్స్, లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

మూడు పక్కల సిసి పోసి ఇంటి ముందు వదిలేసిన పాలకవర్గం అధికారులు.

-చిన్నపాటి వర్షానికే నడవలేని పరిస్థితి నీళ్లు నిలువ.
-మాకు రోగాలు వస్తే ఎవరు బాధ్యులు.

ఖానాపురం జూన్ 30 (వుదయం ప్రతినిధి): మండలంలోని ధర్మారావుపేట గ్రామంలోని 6వ వార్డులోని నడిపెల్లి జగన్నాధరావుఅరుణ దంపతుల ఇంటి ముందు మూడు ప్రక్కల రోడ్లను సిసి పోసి ఇంటి ముందు నీసీ పోయకుండా అప్పటి పాలకవర్గం అధికారులు వదిలేయడంతో చిన్నపాటి వర్షం పడిన మూడు రోడ్ల నీళ్లు మా ఇంటి ముందు నిలువ ఉండి బురదై నడవలేని పరిస్థితి ఇంటి నుంచి బయటికి వెళ్లే పరిస్థితి లేకపోవడం నీళ్లు నిలువ ఉండి దోమలు విపరీతంగా పెరిగి రోగాల బారిన పడుతున్నామని ప్రస్తుతానికి రోగాల బారిన పడిగా నా కుమారులు హైదరాబాదు నుంచి వచ్చి వరంగల్ ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయించుకొని తిరిగి ఇంటికి తీసుకువచ్చారని దంపతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించి వెంటనే నీరు నిలువ ఉండకుండా చేయాలని రోగాల బారిన పడుతున్న దంపతులు ప్రభుత్వ అధికారులు కోరుతున్నారు.

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం యూనివర్సిటీ భూములలో కేటాయించవద్దు:విద్యార్థి సంఘాలు

హాసన్ పర్తి, జులై 1(వుదయం ప్రతి నిది):కాకతీయ యూనివర్సిటీకి చెందిన భూములను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం కొరకు కేటాయిస్తూ కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూయూనివర్సిటీ పరిపాలన భవనం ముందు విద్యార్థి సంఘ నాయకులు ధర్నాచేశారు. యూనివర్సిటీ భూములను కబ్జా కోరాల నుండి రక్షించి చుట్టూ ప్రహరీ నిర్మించాలి. అన్యక్రాంతమవుతున యూనివర్సిటీ భూములను కాపాడాలని,పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పరీక్షల నియంత్రణ అధికారి కట్ల రాజేందర్ అందచేశారు. ఎస్ఎస్యూ జిల్లా అధ్యక్షులు సాయిలు మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి యూనివర్సిటీ భూములను కేటాయించడానికి పాలకమండలి ఆమోదం తెలిపిన నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, యూనివర్సిటీ అధికారులను వారు డిమాండ్ చేసారు. యూనివర్సిటీ భూముల పరిరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలనీ, గతంలో అన్యక్రతానికి గురైన యూనివర్సిటీ భూములను తిరిగి స్వాదినవర్చుకోని, హద్దులు నిర్ణయించి యూనివర్సిటీ చుట్టూ ప్రహరీ నిర్మించాలన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ నీ ఏర్పాటు చెయ్యడం ఆహ్వానించ దగ్గ విషయమే కానీ, దానికీ యూనివర్సిటీ భూములను కేటాయించడం వలన యూనివర్సిటీకీ భవిష్యత్తులో కొత్త నిర్మాణాలు చేపట్టడానికి భూమి కొరత ఏర్పడి నూతన భవనాల నిర్మాణానీకి ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నందున ఇట్టి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు యూనివర్సిటీ అధికారులను డిమాండ్ చేసారు. గతంలో కబ్జాలకు గురైన యూనివర్సిటీ భూములను స్వాధీనం చేసుకుని యూనివర్సిటీకి అప్పచెప్పవలసిన యూనివర్సిటీ అధికారులు, ప్రభుత్వ అధికారులు ఆ విధంగా కృషి చేయకుండా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో చాలా ప్రాంతాలలో ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీను యూనివర్సిటీ భూములలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపట్టడం చాలా దుర్మార్గమని వారన్నారు. ఈనెల 17వ తేదీన యూనివర్సిటీ భూములను ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం కొరకు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్స్ ఆమోదించిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని యూనివర్సిటీ భూములను పరిరక్షించాలనీ, లేనియేడల విద్యార్థి సంఘాలు, విద్యార్థుల ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమం లో ఎఐఎఫ్ఐఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున, డివిస్ఎ రాష్ట్ర కన్వినర్ కామగోని శ్రావణ్, పిడిఎస్యూ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి మర్రి మహేష్, బిఆర్ఎస్వి యూనివర్సిటీ ఇంచార్జి జెట్టి రాజేందర్, పిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జయసూర్య, బిఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షులు శివ, ఎఐడిఎస్ఓ జిల్లా ఉపాధ్యక్షులు మధు, ఎఐఎఫ్ఐఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, డీఎస్ఎ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ, పిడిఎస్యూ జిల్లా అధ్యక్షులు అజయ్, బిఆర్ఎస్వి నాయకులు పస్తం అనిల్, కొత్తూరు రోహిత్, పాలబోయిన రాజు, జువాజీ, శ్రీజిత్ లు తదితరులు పాలుగొన్నారు.

కేశవాపురం గ్రామం లో కొత్త కరెంటు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలి.

-కేశవాపురం రైతులను ఆదుకోవాలి. ఏఐయుకేఎస్ రాష్ట్ర నాయకుడు కమ్మ కోమటి నాగేశ్వరరావు.

పాలేరు జూన్ 30 (వుదయం ప్రతినిధి): తిరుమలాయపాలెం మండలం కేశవాపురం గ్రామానికి చెందిన రైతులు కరెంటు లేక ఇబ్బంది పడుతున్నా కరెంట్ అధికారులు పట్టించు కోవటం లేదు అట్టి వారిపై చర్యలు తీసుకోవాలని సోమవారం తిరుమలాయపాలెం మండలం ప్రజావాణిలో జరిగిన కార్యక్రమంలో తాసిల్దార్. విల్సన్. ఎంపీడీవో సిలార్ సాహెబ్ లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ప్రజావాణి కార్యక్రమంలో అధికారుల సమక్షంలో గంటపాటు ధర్నా చేయడం జరిగింది.గత సంవత్సర కాలంలో సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణానికి అడ్డుగా ఉన్నదని అక్కడ ఉన్నటువంటి డిబి ని తొలగించి కొత్తది వేరే చోట ఏర్పాటు చేస్తామని కొంతకాలం తర్వాత ఉన్న డి.బి.ని తీసుకెళ్లి రైతులను ఇబ్బంది పెడుతున్నారని రైతులు ఐక్యంగా కలిసి ఎంపీ డి వోను కలవడం జరిగింది. తక్షణమే అధికారులు స్పందించి కరెంట్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించకపోతే రాబోవు రోజుల్లో ప్రజా పోరాటం నిర్వహిస్తామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పంద) అనుబంధ అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు అన్నారు. వర్షాకాలంలో నార్లు పోసుకోవటానికి కరెంటు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని తక్షణమే కరెంటు ఏఈ. ఏడి స్పందించి కొత్త ట్రాన్స్ఫార్మర్ ని ఏర్పాటు చేయాలని నాగేశ్వరరావు అన్నారు. కేశవాపురం రైతుల పట్ల కరెంట్ అధికారుల నిర్లక్ష్య వైఖరి విడనాడాలని తక్షణమే కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజావంద) జిల్లా నాయకులు తిమ్మిడి హనుమంతరావు. పాలేరు డివిజన్ నాయకుడు కొత్తపల్లి వెంకట్ రెడ్డి. పేర్ల బిక్షం. మండల వెంకటేశ్వర్లు. సోమన బోయిన లింగయ్య. దొడ్డ వెంకన్న. కన్నెబోయిన రమేష్. దొడ్డ వీరభద్రం. ఏటుకూరి వెంకటేశ్వర్లు. దొడ్డకోటయ్య. కొత్తపల్లి శివప్రసాద్(శివయ్య). ఎస్.కె జమాయిల్. పేర్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బారెపల్లి పాఠశాలలో పీడవి విరమణ మహోత్సవం

బెల్లంపల్లి, జూన్30 (వుదయం ప్రతినిధి) తాండూరు మండలం బారెపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాసాడి శ్రీరాములు పదవి విరమణ మహోత్సవం బారెపల్లిలో విద్యార్థులు తల్లిదండ్రులు సహచర ఉపాధ్యాయుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఎస్ మల్లేశం మాట్లాడుతూ వారి సేవలను గుర్తు చేసుకొని కొనియాడారు. పదవి విరమణ అనంతరం వారు దీర్ఘకాలం ఆరోగ్యంగా ఉండాలని ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో రేచిని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రదీప్, ఉపాధ్యాయ సంఘాల జిల్లా నాయకులు రవికుమార్, వెంకటేశ్వర్లు, జేపీసీ తాండూర్ ప్రతినిధులు విద్యాసాగర్ మధుసూదన్ దేవదాస్ సంపత్ మరియు కాంప్లెక్స్ ఉపాధ్యాయులు వేణుగోపాల్ రావు, శ్రీనివాస్ జయప్రద మల్లయ్య పాఠశాల ఉపాధ్యాయులు సతీష్, మురళీధర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ శంకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

అయిజ శ్రీ కృష్ణవేణి హైస్కూల్ యాజమాన్యంపై ప్రజావాణిలో ఫిర్యాదు

గద్వాల జూన్ 30 (వుదయం ప్రతినిధి) ఐజ మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి ప్రైవేట్ స్కూల్ యజమాని మధుసూదన్ రెడ్డి పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని, తక్షణమే ఆ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని ప్రజావాణిలో విద్యార్థి సంఘ నాయకులు ఫిర్యాదు చేశారు.విద్యార్థి సంఘాల నాయకుల పైకి దాడికి ప్రేరేపించిన స్కూల్ యజమాని మధుసూదన్ రెడ్డి పై జిల్లా కలెక్టర్ కి ఈరోజు ప్రజావాణిలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ జూన్ 27న శుక్రవారం నాడు పి వై ఎల్ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు దానయ్య, కార్యదర్శి హరీష్ గాంధీ చౌక్ లో ఉన్న శ్రీ చైతన్య ప్రైవేటు హైస్కూల్లో బుక్కులు ఉన్నాయనే సమాచారంతో వెళ్లి అక్కడ బుక్కులు అమ్ముతూ ఉంటే పట్టించి మండల విద్యాధికారికి సమాచారం అందించారు. ఎంఈఓకు సమాచారం అందిన పిదప తక్షణమే ముందుగా ఈ స్కూలుకు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీ కృష్ణవేణి స్కూలు యజమాని మధుసూదన్ రెడ్డి వచ్చారు. తరువాత మండల విద్యాధికారి వచ్చారని దానయ్య తెలిపారు. అటు పిమ్మట తక్షణమే మధుసూదన్ రెడ్డి స్కూల్లో బస్సు లకు డ్రైవర్ లుగా పనిచేస్తున్న వారిని పిలిపించి విద్యార్థి సంఘాల నాయకుల పైకి దుర్భాషలాడుతూ దాడి చేసే విధంగా ప్రేరేపించడం దుర్మార్గం. తక్షణమే అక్కడ జరిగిన గొడవలో ఎంక్వయిరీ చేసి ఎవరెవరు అక్కడికి వచ్చారో, మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి శ్రీ కృష్ణవేణి స్కూల్ యజమాని, వారి డ్రైవర్స్ దేనికోసం అక్కడికి వచ్చారు.. రౌడీయిజం చేయడానికి వచ్చారా..? మధుసూదన్ రెడ్డి నువ్వు విద్యానంస్థలు నడుపుతున్నావా లేకుంటే గుండాయిజం చేయడానికి విద్యానంస్థ లలో పనిచేస్తున్న వారిని ప్రేరేపిస్తున్నావా? అని అన్నారు. బుక్కుల పేరుతో, దుస్తుల పేరుతో టై బెల్టుల పేరుతో వేల రూపాయలు దోచుకుంటూ కోట్లు సంపాదించి ఇవాళ రౌడీయిజంను ప్రేరేపిస్తున్నావా అని అన్నారు. పేద తల్లిదండ్రుల దగ్గర డబ్బుల దోపిడి చేస్తూ నర్సరీ నుంచి టెన్త్ వరకు ఒక్కొక్క విద్యార్థికి 50 నుంచి 60 వేలు తీసుకుంటూ భారీ దోపిడీ చేస్తున్నావని అన్నారు. నీ స్కూల్లో ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేస్తున్నావా..? విద్యా హక్కు చట్టం ప్రకారం 25 శాతం పేద విద్యార్థులకు ఫ్రీగా సీట్లు ఇస్తున్నావా..? నీ స్కూల్లో ఉన్న అంతమందికీ కరెక్ట్ గా లెట్రిన్స్ ఉందా...బాత్రూమ్స్ ఉన్నాయా..? ఫైర్ సేఫ్టీ ఉందా..? రూల్ 15 సెక్షన్ 4 ప్రకారం నీవు తీసుకుంటున్న ఫీజులో 50% టీచింగ్, నాన్ టీచింగ్, సిబ్బంది జీతాలకు చెల్లిస్తున్నావా ప్రైవేట్ పుస్తకాలను అమ్ముకూడదని గవర్నమెంట్ విద్యా విధానం చెప్తా ఉంటే నడిరోడ్డులో పట్టపగలే దోపిడి చేస్తున్నావని అన్నారు. దోపిడీ చేయడమే కాకుండా విద్యార్థి సంఘాల నాయకులకు పైకు దాడి చేయడానికి ప్రేరేపిస్తావా..? అని అన్నారు. త్వరలోనే నీస్కూల్లో ఏమేమి దోపిడీ జరుగుతుందో, నీవు ఏమేమి చేస్తున్నావో అన్ని బయటకు వస్తాయి అని అన్నారు. తక్షణమే ఆ స్కూల్ యొక్క గుర్తింపును రద్దు చేయాలని కలెక్టర్ గారికి విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది.జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య హైస్కూల్లో పట్టుబడ్డ బుక్కులను కూడా ఎంఈఓ తో సీజ్ చేయించాం అక్కడ కూడా ఏ సమస్య రాలేదు.. అదేవిధంగా మల్దకల్ ప్రైవేట్ స్కూల్లో బుక్కులు పట్టుపడితే అక్కడ కూడా సీజ్ చేయించాం అక్కడ ఏ సమస్య రాలేదు. మరి ఐజా మండల కేంద్రంలో శ్రీకృష్ణవేణి స్కూల్లో బుక్కులను సీజ్ చేయగానే ఎందుకు ఇంత రాదాంతం చేస్తున్నారో..మరి దీని వెనక ఎవరెవరున్నారో ఏందీ అనేది త్వరలోనే అన్ని విషయాలు బయటకు వస్తాయి. ఇందులో నిష్పక్షపాతంగా విద్యార్థి సంఘం నాయకుల పైకి దాడికి ప్రేరేపించినా వ్యక్తి మధుసూదన్ రెడ్డి పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి ఫిర్యాదు చేశాం లేని పక్షంలో త్వరలో పెద్ద ఎత్తున కూడా ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు బిఆర్ఎస్వి జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య, ఏఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, నడిగడ్డ పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు చాంద్ పాషా, తిరుమలేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

పని చేయని అధికారులపై కఠిన చర్యలు తప్పవు

-ఎమ్మెల్యే డా. చిట్టెం. పర్ణిక రెడ్డి మున్సిపల్ అధికారులతో సమీక్షా

నారాయణపేట టౌన్ జూన్ 30(వుదయం ప్రతినిధి) నారాయణపేట మున్సిపల్ అధికారులు పనితీరు పై ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం. పర్ణిక రెడ్డి అసహనం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు అనుకూలంగా పని చేస్తున్నా, కొందరు అధికారులు పనులు చేయడం లేదని పనితీరు మార్చుకోవాలని లేకుంటే వారిపై కఠిన చర్యలు తప్పవని అధికారులకు హెచ్చరించారు. సోమవారం నారాయణపేట లోని ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపాలిటీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షా సమావేశానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులను సైతం ఎమ్మెల్యే ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి అధికారుల పనితీరు పై అసంతృప్తి వ్యక్తం చేశారు.పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ ఘోరంగా ఉందని,ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నా100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో సరిగ్గా నిర్వహించడం లేదన్న విషయం తన దృష్టిలోకి వచ్చిందని,100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వార్డుల్లో ఫాగింగ్ చేయాలని, వీధి లైట్లు అమర్చి ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా కార్యక్రమం పకడ్బందీగా అమలు చేయాలని కమిషనర్ కు ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ త్వరగా చేయాలని,లబ్ధిదారులకు అవగాహన కల్పించి వారిలో ఉన్న అపోహలు తొలగించాలని వార్డ్ ఆఫీసర్లకు సూచించారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా ప్రత్యేక రుణం అందించేందుకు ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందించాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు.నోటీసులు ఇచ్చి మరి నల్లబిల్లు చెల్లించాలని ప్రజలను బలవంతం చేయొద్దని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ పనితీరు పై అసంతృప్తి వ్యక్తం. మున్సిపాలిటీ లో అధికారులు ఏపని చేయడం లేదని, మున్సిపల్ కమిషనర్ ఇష్టానుసారంగా,కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతూ,ఏ పని చేయడం లేదని, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు సమాచారం ఇవ్వకుండానే వార్డుల్లో అధికారులు మార్క్ అవుట్ లో ఇస్తున్నారని, యస్ డి ఎఫ్ నిధులు ద్వారా నామినేషన్ పద్ధతి లో పనులు చేయుటకు కమిషనర్ అనుమతి ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని,కొత్తగా నిర్మించుకున్న గృహలకు నెంబర్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని,పట్టణ అధ్యక్షుడు ఎండి.సలీంతో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.అధికార పార్టీ నాయకులను కలుపుకొని పోవాలని, తప్పనిసరిగా ఇందిరమ్మ కమిటీ సభ్యులకు సమాచారం ఇచ్చి ఇండ్ల గ్రౌండింగ్ చేయాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు ఇచ్చారు.ఈ సమీక్షా సమావేశంలో తన దృష్టికి వచ్చిన సమస్యలు నెల రోజుల్లో అధికారులు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి శంకర్,మున్సిపల్ కమిషనర్ బోగేశ్వర్,ఇంజనీర్ మహేష్,అధికారులు శ్రీనివాస్,లక్ష్మి నర్సింహ,చెన్న కేశవులు,నాయకులు మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం, నాయకులు గందే చంద్రకాంత్, హరినారాయణ భట్టాడ్, మనోహర్ గౌడ్, వకీల్ సంతోష్,సుధాకర్, మాజీ కౌన్సిలర్లు మహేష్,అమీరుద్దీన్,మల్లేష్,డా.సాయిబాబు,తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిసిన ఏమాజి

బెల్లంపల్లి, జూన్30 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడుగా సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచందర్ రావు ఎన్నిక పట్ల బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి హర్షం వ్యక్తం చేశారు. సీనియర్ న్యాయవాదికి, పార్టీ విధేయునికి దక్కిన గౌరవంగా అభివర్ణించారు. ఆయన క్రమశిక్షణ కలిగిన గొప్ప నాయకుడు అని తెలిపారు. ఆయన నాయకత్వంలో రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన పేరును ప్రపోజ్ చేసే అవకాశం నాకు కల్పించి గౌరవం కల్పించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఆయన నామినేషన్ పత్రాలపై కొయ్యల ఏమాజి, అరుముల్ల పోషం ప్రపోజ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన రామచందర్ రావును శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

నకిరేకల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ధర్మారావుపేట గ్రామ యువకుడు అడ్డూరి.

-తల్లిదండ్రులు గ్రామస్తులు ఆనందం వ్యక్తం.

ఖానాపురం జూన్ 30 వుదయం ప్రతినిధి): మండలంలోని ధర్మారావుపేట గ్రామానికి చెందిన అడ్డూరి మోహన్ రావురేణుక దంపతుల కుమారుడు అడ్డూరి రంజిత్ రావు హైదరాబాద్ సెక్రటేరియట్లో సెక్షన్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ ప్రమోషన్ పై నల్లగొండ జిల్లా నకిరేకల్ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన నూతన మున్సిపల్ కమిషనర్ కు తల్లిదండ్రులు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు.

ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

-ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేసిన బాధిత కుటుంబం

అలంపూర్ జూన్ 30 (వుదయం ప్రతినిధి) ఇద్దరూ వికలాంగ ఆడపిల్లలు దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న, భార్య వృద్ధాప్యంలో ఉన్న భర్త అయిన అయిజ పట్టణానికి చెందిన మాన్వి కురువ తిమ్మప్ప మట్టి మిద్దె ఇల్లు గత వర్షం కాలంలో కూలిపోయింది. వారిని శిథిలగృహం నుంచి బయటకు తరలించి శిథిలగృహం మట్టిని తొలగించే క్రమంలో అప్పటి రెవెన్యూ అధికారులు మీకు కచ్చితంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఎలాగూ ఇందిరమ్మ ఇల్లు వస్తుందని ఉద్దేశంతో వర్షాకాలం ముందే తమ పెన్షన్ డబ్బుల్లో పొదుపు చేసుకున్న సొమ్ముతో పాటు కొంత అప్పు తెచ్చి ఆ కుటుంబీకులు రెండు రూములు నిర్మించుకున్నారు. ప్రస్తుతం మంజూరు కోసం వెళితే మేము అనుమతి ఇచ్చే కన్నా ముందే నువ్వు ఇల్లు నిర్మిస్తున్నావు,అందుకే నీకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయలేమని సంబంధిత అధికారులు చెప్పడంతో దిక్కుతోచని స్థితిలో ఆ కుటుంబీకులు ఉన్నారు. దీంతో వీరి దీన పరిస్థితిని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చే ఉద్దేశంతో అయిజ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ని కలిసి ఈ కుటుంబ పరిస్థితిని వివరించారు.అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగరావు ని ఆదేశించారు. అందుకు ఆ కుటుంబ సభ్యులు సింగిల్ విండో వైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ లో భారీగా చేరికలు.

-పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జువ్వాడి బ్రదర్స్

కోరుట్ల జూన్ 30 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ గంగంపేట 17వ వార్డు మాజీ కౌన్సిలర్ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు సోగ్రాబి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఏఆర్ అక్బర్ ఆధ్వర్యంలో 17వ వార్డుకు చెందిన సుమారు 200 మంది యువకులు మహిళలు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అల్లు తౌసెండ్ యూత్ టీం సభ్యులకు పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జువ్వాడి నర్సింగరావు జువ్వాడి కృష్ణారావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వం అని ప్రజల అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ద్యేయం అన్నారు గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి అర్హులైన లబ్ధిదారులకు ఒక్క రేషన్ కార్డులు కూడా మంజూరు చేయలేక పోయిందని కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యవధిలోనే అర్హులైన లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు అలాగే అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు జనరల్ నిధుల నుండి వార్డుల అభివృద్ధి కృషి చేస్తున్నామన్నారు కోరుట్ల లో మెట్ పల్లి లో హైడ్రా లేదన్నారు అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామన్నారు హై మాస్ లైట్ మంజూరు చేస్తున్నట్లు జువ్వాడి నర్సింగరావు ప్రకటించారు ప్రజలకు ఏ సమస్య వచ్చిన తన వద్దకు వచ్చిన సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

టీయూడబ్ల్యూజే (ఐజేయు) పట్టణ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక.

-అధ్యక్షులుగా మల్లేష్ బొడ్డుపల్లి

-ప్రధాన కార్యదర్శిగా శ్రీశైలం

నాగర్ కర్నూల్ జూన్ 30(వుదయం ప్రతినిధి) తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఐజేయు)నాగర్ కర్నూల్ టౌన్ కమిటీని రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశం అనంతరం పట్టణ అధ్యక్షులుగా మల్లేష్ బొడ్డుపల్లి, కార్యదర్శిగా శ్రీశైలం ను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులను రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్ అభినందించారు. యూనియన్ బలోపేతానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి. తాలూకా అధ్యక్షుడు సందు యాదగిరి, కార్యదర్శి సాయిలు సాగర్ ఉపాధ్యక్షుడు రాంప్రకాష్, కార్యనిర్వహక కార్యదర్శి మహ్మద్ దర్వేష్ సీనియర్ పాత్రికేయులు పి.విజయ్ గౌడ్ ,వెంకటస్వామి, కొండకింది మాధవరెడ్డి, కంది కొండ మోహన్ తో పాటు ఇతర తాలూకా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పరిశోధనా కేంద్రంగా పింగిళి మహిళా కళాశాలకు గుర్తింపు!

-ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి

హనుమకొండ, జూన్ 30(వుదయం జిల్లా ప్రతినిధి) : కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ పీ జీ (అటానమస్) కళాశాలను పరిశోధనా కేంద్రంగా గుర్తించామని సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ తాళ్లపల్లి మనోహర్ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ చరిత్ర విభాగ పరిశోధన పర్యవేక్షకులుగా నియమితులైన పింగిళి మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) వడ్డేపల్లి చరిత్ర విభాగ సహాయ ఆచార్యుడు డా. కొలిపాక శ్రీనివాస్ ను కాకతీయ ప్రభుత్వ కళాశాల చరిత్ర విభాగ అధ్యాపకురాలు డా.ఎల్.ఇందిర ను అభినందించారు. ఈ సందర్భంగా పింగిళి మహిళా కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొ. డి చంద్రమౌళి మాట్లాడుతూ అత్యున్నత బోధనా ప్రమాణాలు మరియు పరిశోధనా ప్రమాణాలు నెలకొల్పిన పింగిళి కళాశాలకు పరిశోధనా కేంద్రంగా గుర్తింపు రావడం గర్వకారణమని తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో డాక్టర్ కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ కళాశాల విద్య అధ్యాపకులుగా పనిచేస్తున్న వారికి పరిశోధన పర్యవేక్షకులుగా అవకాశం కల్పించిన తెలంగాణ కళాశాల విద్య కమిషనర్ శ్రీదేవసేన ఐఏఎస్ కు,కాకతీయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ ప్రతాప రెడ్డి కళాశాల శాఖ సంచాలకులు ప్రొఫెసర్ రాజేందర్ సింగ్ , ప్రొఫెసర్ బాల భాస్కర్ , రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం , సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ టి.మనోహర్, పింగిళి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి తదితరులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలోవైస్ ప్రిన్సిపాల్ డా.సుహాసిని, ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ డా.సురేష్ బాబు,అకడమిక్ కోఆర్డినేటర్ డా.అరుణ, డా. రామకృష్ణారెడ్డి, డా. ప్రవీణ్, పిడి సుజాత, డా. ప్రశాంతి, డా. పద్మ మరియు వివిధ విభాగాల అధిపతులు,భోధన,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

పరకాల ఎక్సైజ్ స్టేషన్లో వాహనాల వేలం.

పరకాల జూమ్ 30 (వుదయం ప్రతినిధి): పరకాల ఎక్సైజ్ స్టేషన్ నందు వివిధ నేరాల పై పట్టుబడిన వాహనాలను జిల్లా ఎక్సైజ్ అధికారి వరంగల్ రూరల్ ఆదేశానుసారం తేదీ. 02.7.2025 (బుధవారం) రోజున ఉదయం 11:00 గంటలకు ఎక్సైజ్ స్టేషన్ పరకాల నందు వాహనాలను వేలం వేయబడును. కావున ఆసక్తి కలిగినవారు ఎక్సైజ్ స్టేషన్ పరకాల నందు వాహనం అప్ సెట్ ప్రైస్ పై 50% డిపాజిట్ గా చెల్లించి వేలంలో పాల్గొనాల్సిందిగా పరకాల ఎక్సైజ్ సీఐ తాతాజీ తెలిపారు.

సీసీ కెమెరాలు పనిచేసేలా చూడాలి : ఎస్ఐ అనూష

జన్నారం, జూన్ 30(వుదయం విలేకరి) జన్నారం మండల కేంద్రంలోని వివిధ బ్యాంకులలో ఉన్న సీసీ కెమెరాలను ఎస్ఐ గొల్లపల్లి అనూష పరిశీలించారు. సోమవారం జన్నారం మండల కేంద్రంలోని ఎస్బిఐ,యూబీఐ,కో ఆపరేటివ్ తదితర బ్యాంకులను సందర్శించి అక్కడ ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు.అనంతరం ఆయా బ్యాంకులలోని ఏటీఎంలను కూడా పరిశీలించి బ్యాంకు మేనేజర్లతో మాట్లాడారు.సీసీ కెమెరాలు పనిచేస్తే బ్యాంకులకు రక్షణ ఉంటుందని మేనేజర్లకు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా బ్యాంకు మేనేజర్లు, సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

రేషన్ కార్డు ఉన్నవారు అలర్ట్ ..నేటితో ముగిసిన మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ.

-పర్వతగిరి తహసిల్దార్ టి. వెంకటస్వామి.

పర్వతగిరి, జూన్ 30 (వృదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కేంద్రంలో తహసీల్దార్ టి వెంకటస్వామి మాట్లాడుతూ.. తెలంగాణలో జూన్, జులై, ఆగస్టు నెలల కోసం మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ నేటితో (జూన్ 30) ముగిసింది. ఈ రోజు తర్వాత రేషన్ బియ్యం తీసుకోని వారికి మళ్లీ సెప్టెంబర్‌లోనే అవకాశం లభిస్తుంది.

వర్షాకాలంలో కొండ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లోని ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, కేంద్ర ప్రభుత్వం ఈ మూడు నెలల రేషన్‌ను జూన్‌లోనే పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశించింది. ఈ నిర్ణయం మేరకు, ప్రతి లబ్ధిదారునికి నెలకు 6 కిలోగ్రాముల చొప్పున మొత్తం 18 కిలోగ్రాముల బియ్యం అందించారు.

ఈ పంపిణీ వల్ల వర్షాకాలంలో రవాణా సమస్యలను తగ్గించి, గిరిజన, కొండ ప్రాంత ప్రజలకు సకాలంలో రేషన్ అందించడం సాధ్యమైందని అధికారులు తెలిపారు. రేషన్ బియ్యం తీసుకోవడానికి ఈ రోజు చివరి అవకాశమని, లబ్ధిదారులు వెంటనే సంబంధిత రేషన్ దుకాణాలను సంప్రదించి రేషన్ బియ్యం తీసుకున్నారని తహసిల్దార్ టి వెంకటస్వామి తెలిపారు.

కుంట నారాయణరెడ్డి పదవీ విరమణ. జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల జూన్ 30 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన నీటిపారుదల అండ్ ఆయకట్టు అభివృద్ధి శాఖ కార్యనిర్వహణాధికారి కుంట నారాయణరెడ్డి పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొని శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతోపాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ రిజ్వాన్ పాషా తదితరులు పాల్గొన్నారు

జులై 4న ఎల్బీ స్టేడియంలో మల్లికార్జున ఖర్గే సభను విజయవంతం చేయండి

-భువనగిరిలో సన్నాహక సమావేశం

భువనగిరి, జూన్ 30(వుదయం జిల్లా ప్రతినిధి) : జులై 4న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న ఏఐసీసీ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున ఖర్గే గారి బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ భువనగిరి జిల్లా కేంద్రంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అండెం సంజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, భువనగిరి పార్లమెంట్ ఇంచార్జీలు కోటంరెడ్డి వినయ్ రెడ్డి, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నూతి సత్యనారాయణ గౌడ్, ఈ.వి. శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ.

-టెంకాయ కొట్టి పనులను ప్రారంభించిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల జూన్ 30 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ఇటీవల ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యుల తో కలిసి ప్రొసిడింగ్ పత్రాలను అందజేయడం జరిగింది అందుకు సంబంధించిన ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులు సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేపట్టారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేసి టెంకాయ కొట్టి ఇందిరమ్మ ఇండ్ల పనులను ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను ఇటీవల అందజేయడం జరిగిందని ఇందులో భాగంగా సోమవారం లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టగా ఇట్టి కార్యక్రమంలో పాల్గొని టెంకాయ కొట్టి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టాలని నిర్మాణాలు చేపట్టాలని కోరారు ఇంటి నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని బ్యాంకు ఖాతాలో డబ్బులు జమవుతాయన్నారు కావున అర్హులైన ప్రతి ఒక్కరు త్వరగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని కోరారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం పాటు పడే ప్రభుత్వం అన్నారు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడమే కాకుండా అర్హులైన లబ్ధిదారులు అందరికీ కూడా రేషన్ కార్డులు మంజూరు చేస్తూ రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులందరికీ సన్న బియ్యాన్ని పంపిణీ చేపట్టిందన్నారు కావున అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను నతియోగం చేసుకోవాలి కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

పసుపు బోర్డుకు నిధులేవి ?

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందనటం హాస్యాస్పదం

సీపీఐ (ఎం) ఎద్దేవా

అమిత్‌షా వచ్చి నిజామాబాదులో పసుపుబోర్డు కార్యాలయాన్ని ఎంఎల్‌ఏ ఆఫీసులో ప్రారంభించడం తప్ప, బోర్డు పనుల అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించకపోవడం వల్ల సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. అమిత్ షా వస్తున్న సందర్భంగా ఎలాంటి నిరసనలకు, ఆందోళనలకు పిలుపులేకున్నా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్‌బాబుతో పాటు, మిగతా నాయకులను, కార్యకర్తలను, ఇతర వామపక్ష పార్టీల నాయకులనంతా ముందురోజే అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించడాన్ని సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తున్నది. కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పలికే పద్ధతుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇలాంటి చర్యలకు పూనుకోవడాన్ని సీపీఐ(ఎం) వ్యతిరేకిస్తున్నది. ఇప్పటికే రాష్ట్రంలో కొంత మంది బీజేపీ ఎమ్మెల్యేలను, ఎంపీలను గెలిపించి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణలో మేము అధికారంలోకి రాబోతున్నామని నిన్న అమిత్ షా మాట్లాడడం హాస్యాస్పదం. రాబోయే ఎన్నికల్లో బీజేపీకి ఉన్న సీట్లే గల్లంతవుతాయి. బీజేపీ రాష్ట్రానికి ఏం చేసిందని గెలుస్తామని కలలుగంటుందో అర్థంకావడంలేదు. నిజామాబాదు ప్రాంతంలో పసుపు ఎక్కువ ఉత్పత్తి అవుతుందని అమిత్‌షా చెప్పినప్పటికీ, ఈ బోర్డుకు కావాల్సిన యంత్రాలు తదితర పరికరాలకు ప్రతిపాదనలు గాని, కేటాయింపులు చేయలేదు. పసుపు బోర్డు ప్రాంతంలోని రైతుల సమస్యలపై, కనీస మద్దతు ధరపై ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఇదే కాకుండా, రాష్ట్రంలో ప్రాజెక్టులకు నిధులు కేటాయింపుతో పాటు, జాతీయ హోదా కూడా ఇవ్వలేదు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీకి, రైల్వే కోచ్ ఏర్పాటుకు కూడా నిధుల కేటాయింపులేదు. ఆదిలాబాదు జిల్లాలో సిమెంట్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తామని చెప్పి బీజేపీ ఎంఎల్‌ఏగా గెలిచిన పాయల్‌శంకర్, ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదు. ఆదిలాబాదు అడవి ప్రాంతంతో పాటు, ఆసిఫాబాద్‌లోని 10మండలాల్లో దాదాపు ఏడు లక్షల ఎకరాల భూమినంతా కాజేసే కార్పొరేట్ సంస్థలకు అప్పగించి, గిరిజనులనంతా ఆ ప్రాంతాల నుంచి తరిమేసే కార్యక్రమానికి పూనుకుంటున్నది. కేంద్ర ప్రభుత్వం వత్తిడితోనే రాష్ట్ర ప్రభుత్వం కూడా జీవోని తెచ్చింది. రాష్ట్ర అభివృద్ధికి, హక్కులకు, నిధులకు, సామాజిక న్యాయానికి, రాష్ట్ర ప్రజానీకానికి పూర్తి వ్యతిరేకంగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం పనిచేస్తున్నది. ఈ నేపథ్యంలో మతోన్మాద రాజకీయాలను కొనసాగిస్తున్న బీజేపీని ఓడిరచడానికి సీపీఐ(ఎం)తో సహా, ఇతర వామపక్ష పార్టీలు కలిసి పనిచేస్తాయి.

చేపల వేటకు వెళ్తే చర్యలు తీసుకుంటాం

-మత్స్యశాఖ అధికారి ధోలీసింగ్

నిజాంసాగర్, జూన్ 30(వుదయం ప్రతినిధి): చేపలు తమ సంతానాన్ని పెంచుకునే కాలం కావడంతో మత్స్యకారులు ఎవరూ నిజాంసాగర్ జలాశయంలోకి చేపల వేటకు వెళ్ళరాదని తమ ఆదేశాలు బేఖాతర్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మత్స్యశాఖ అధికారి ధోలీసింగ్ హెచ్చరించారు. ఆయన సోమవారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. చేపలు ఈ వర్షాకాలంలో సంతాన ఉత్పత్తి చేసుకునే సమయం జూలై 1 ఆగస్టు 31 వరకు ఉంటుందని, ఈ కాలంలో చేపల వేటను నిషేదించినట్లు తెలిపారు. తమ ఆదేశాలు బేఖాతర్ చేస్తూ ఎవరైనా చేపల వేటకు వెళ్తే వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు.

పిరి లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి బ్రదర్స్

కోరుట్ల జూన్ 30 (వుదయం ప్రతినిధి) మొహరం వేడుకల్లో భాగంగా సోమవారం కోరుట్ల పట్టణ అయిలాపూర్ దర్వాజా వద్ద గల పీరి లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు ఈకార్యక్రమంలో

ఉర్దూ మీడియం పాఠశాలను సందర్శించిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల జూన్ 30 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 17వ వార్డు గంగంపేటలో గల ఉర్దూ మీడియం పాఠశాలను సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ తో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా స్థానికులు పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాల గురించి కృష్ణారావుకు వివరించారు అనంతరం కృష్ణారావు మాట్లాడుతూ పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఘాట్ కేసర్ లో త్వరగా డే కేర్ సెంటర్ నిర్మించాలి

మేడ్చల్, జూన్ 28(ఎ.ఎం.ఎస్): తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన మెమో నెం. 2407 ప్రకారం 29 జిల్లాల్లో ఒకటి చొప్పున, హైదరాబాదు, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, హనుమకొండ జిల్లాల్లో రెండేసి మల్టీ-సర్వీస్ డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొంది. మల్కాజిగిరికి కేటాయించిన కేంద్రాన్ని ఘాట్‌కేసర్‌లో ఏర్పాటు చేయాలని టాస్కా నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పీవీ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన మంత్రి పొన్నం

ఖైరతాబాద్, జూన్ 28(ఎ.ఎం.ఎస్): 104వ పీవీ జయంతి సందర్భంగా శనివారం నెక్లెస్ రోడ్లోని పీవీ జ్ఞానభూమిలో మాజీ ప్రధాని నరసింహారావుకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఉచిత ఐ స్క్రీనింగ్ క్యాంప్‌ను ప్రారంభించారు. పీవీ విద్యా, ఆర్థిక రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారని పేర్కొన్నారు.